క్లుప్తంగా

క్రీడలకు ప్రోత్సాహం



ముస్తాబాద్: క్రీడలను ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. ఎస్‌జీఎఫ్, సీఎంకప్ వంటి క్రీడలతో గ్రామీణ క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బొంద్యుల దేవిరెడ్డి, గంతరాజు, ఏఎంసీ డైరెక్టర్ క్యారం రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ప్రశాంత్, కరుణాకర్, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దత్త ఆలయంలో పూజలు



బోయినపల్లి: మండలంలోని వరదవెల్లి గుట్టపై శ్రీ గురు దత్తాత్రేయస్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి, సంక్రాంతి పర్వదినం సందర్భంగా పెద్దమొత్తంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మా నీటిలో బోటు ద్వారా ఆలయానికి చేరుకున్న భక్తులకు పూజల అనంతరం ప్రసాద వితరణ అందించారు. పూజారి రత్నాకరశర్మ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు



నగదు అందిస్తున్న శేఖర్

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని పలువురు దాతలు అయ్యప్ప ఆలయ నిర్మాణానికి సోమవారం విరాళాలు అందజేశారు. డాక్టర్ ఏ శేఖర్ రూ.30 వేలు, జలపతి రెడ్డి రూ.21వేలు, చిట్టి ఆనంద రెడ్డి రూ.21వేలు, ఉప్పల వేణు, మురళి రూ.24 వేలు, చిట్టి కృష్ణారెడ్డి రూ.10 వేలను విరాళంగా గురుస్వాములు రవీందర్‌రెడ్డి, ఎర్రోజు గోపాలచారి, చక్రధర్ రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, ఎర్రోజు సత్యంకు అందజేశారు.

అనారోగ్యంతో మహిళ మృతి



మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని బరిగెల గూడెంకాలనీకి చెందిన గ్యార పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. భర్త నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ దంపతులకు నితీష్, అభిరామ్ కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు దివ్యాంగుడు, చిన్న కుమారుడి గుండెలో రంధ్రం ఉంది. వైద్యం చేయించలేని నిస్సహాయ స్థితిలో తండ్రి ఉన్నాడు. మృతదేహం వద్ద ఐదు నెలల చిన్నారి, ఏడేళ్ల మరో కుమారుడు కూర్చొని ఏడవడం చూసి కాలనీవాసులు కంటతడి పెట్టారు.

ఆర్థికసాయం అందజేత



ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గ్రామానికి చెందిన కానాపురం రాజు అనే దినసరి కూలీ ముంబైలో కూలి పని చేస్తుండగా వారం రోజుల క్రితం భవనంపై నుంచి మృతిచెందాడు. మృతుడికి భార్య ఉషా, కుమారుడు గణేశ్, కూతురు ఉన్నారు. గ్రామస్తులు విరాళాలు పోగుచేసి రూ.45,300 నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కదిరే రజిత, గ్రామస్తులు శ్రీనివాస్, అందె చంద్రయ్య, రాజు, కొలనూరి శంకర్, అన్నవేని రవి, ధర్మరపు సతీశ్, ఆగం, లక్ష్మణ్, శరవింద్, నిమ్మల బాబు, కదిరె రమేశ్, బాల్‌రెడ్డి, సతీశ్, రాజయ్య తదితరులున్నారు.

బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో బీజేపీ నాయకులు సోమవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడిగా మిర్యాల్‌కార్ బాలాజీ ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోనరావుపేట లో బాలాజీని ఘనంగా సన్మానించారు. నాయకులు బైరగోని సురేశ్‌గౌడ్, దిలీప్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

గంభీరావుపేట: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగు వెలుగు నంది పురస్కారాన్ని అందుకున్న సామాజిక కార్యకర్త, మా అనాథ వృద్ధుల ఆశ్రమం నిర్వాహకుడు మల్లుగారి నర్సాగౌడ్‌ను అంబేడ్కర్ సంఘం యూత్ విభాగం నాయకులు సన్మానించారు.



సిరిసిల్ల టౌన్‌లో : ముగ్గులు వేస్తున్న యువతులు



ఎల్లారెడ్డిపేట : హరిదాస్‌నగర్‌లో భోగి మంటలు

ఘనంగా భోగి వేడుకలు

సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతోపాటు మండలాల్లో సోమవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. యువకులు, చిన్నారులు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. చిన్నారులకు పెద్దలు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఆకట్టుకున్నాయి. పండుగ నేపథ్యంలో పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో ఆకట్టుకుంటున్న ముగ్గు



ఎల్లారెడ్డిపేటలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సిరిసిల్ల టౌన్ : విశ్వబ్రాహ్మణ వీధిలో భోగి మంటలు వేస్తున్న మహిళలు

విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట: బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేను విమర్శించడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. సోమవారం మల్కపేట రిజర్వాయర్ పంప్‌హౌస్ వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గతంలో ఈ ప్రాజెక్ట్ పనులు నడిచినపుడు ఇసుక, మట్టి దోచుకున్న వ్యక్తులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు.పదేళ్లు అధికారంలో ఉండి మేమే ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ప్రవర్తన మార్చుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి, ఏడాదిలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి గొట్టె రుక్మిణి, ఏఎంసీ డైరెక్టర్లు వెంకన్న, నాగభూషణం, లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, బీసీ సెల్ కార్యదర్శి శంకర్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, బొర్ర రవీందర్, సదానందం, కాశీరాం, రమేశ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, కుంట శ్రీనివాస్, పెంతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మార్గం దిగ్బంధం



కొదురుపాక వద్ద బీఆర్‌ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

సిరిసిల్ల/బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో పోలీసులు ముందుజాగ్రత్తగా జిల్లాను అష్టదిగ్బంధం చేశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి కరీంనగర్ వెళ్లే అన్ని మార్గాలలో పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తరలిస్తున్నారని తెలుసుకున్న జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు అక్కడికి బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో బోయినపల్లి మండలం కొదురుపాక వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ నిరసన కూడా తెలపకుండా పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాష్, కుంబాల మల్లారెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, శివరామకృష్ణ, ఎడ్ల లక్ష్మణ్‌లను అడ్డుకున్నారు. వీరందరిని కొదురుపాక వద్ద గల మిడ్‌మానేరు బ్రిడ్జి వద్ద జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకుని, తిరిగి వెనక్కి పంపించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



చందుర్తి : ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

చందుర్తి: మండలంలోని కిష్టంపేటలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్వేచ్ఛ, మిత్ర యూత్ క్లబ్ సభ్యులు ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని పల్లె చైత్ర, ద్వితీయ బహుమతి నీరటి పూర్ణిమ, తృతీయ బహుమతిని సౌజన్యను ఎంపిక చేసి వారికి యూత్‌క్లబ్ సభ్యులు బహుమతులు అందించారు. యూత్ అధ్యక్షుడు రంజిత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన అండెం రవళి (ప్రథమ), దొడ్డ మౌనిక (ద్వితీయ), ఎల్ల జ్యోతి (తృతీయ)కు బహుమతులను చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి అందజేశారు. అధిక పాల ఉత్పత్తి చేసిన రైతులు మారుపాక రాజయ్య (ప్రథమ), రావులపెల్లి మహిపాల్‌రెడ్డి (ద్వితీయ), పుట్ట చిన్న రాజారాం (తృతీయ) బహుమతులు అందించారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూంరెడ్డి, ట్రాక్టర్ యూనియర్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని 12వ వార్డులో ఎస్‌వైకేఎస్ మైభారత్-హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు. మాజీ సర్పంచ్ లతశ్రీ, మాజీ ఉపసర్పంచ్ మోహన్, తదితరులు ఉన్నారు.

రుద్రంగి: మానాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా రాష్ట్ర కార్పొరేషన్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ చిన్న భూమయ్య, మాజీ సర్పంచ్ మానస, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



షటిల్ ఆడుతున్న చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సిరిసిల్ల అశోక్

రుద్రంగి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఈ టోర్నమెంట్ రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, సంద్యాడపు వెంకటేశ్, పులి రాజేశ్, బాసని రాజు, తదితరులు ఉన్నారు.

కళాకారులకు సన్మానం



వేములవాడఅర్బన్: పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు డోలు కళాకారుల చిన్నారులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి కళాకారులు ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఒగ్గు డోలు, బోనం విన్యాసాలు ప్రదర్శించి ప్రధాని మోదీ మన్ననలు పొందారు. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా కన్వీనర్ పాలాస నరేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య, సత్తయ్య, వెంకటేశ్, కొమురయ్య, మైలారం రాము, నాగుల రాము తదితరులు ఉన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే కేసులు

ఎల్లారెడ్డిపేట: సామాజిక మాధ్యమాల్లో మతాలకు సంబంధించి రెచ్చగొట్టే పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం మాట్లాడారు. కుల మతాలకు సంబంధించి ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే ఆ గ్రూప్‌ల నుంచి తొలగించాలని అడ్మిన్‌లను కోరారు.

క్రికెట్ కిట్ అందజేత

బోయినపల్లి: మండలంలోని తడగొండలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమకూర్చిన క్రికెట్ కిట్‌ను సోమవారం బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు అందించారు. గోగూరి దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

సిరిసిల్లకల్చరల్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ కృష్ణ అన్నారు. సోమవారం శ్రీనగర్ కాలనీలో మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు, మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

● **డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరిపై కేసు**

ముస్తాబాద్: ముస్తాబాద్-మద్దికుంట రహదారిలో చేపట్టిన వాహనాల తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ఆదివారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని, ముస్తాబాద్‌కు చెందిన దీపక్, రాకేశ్ మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇద్దరు యువకులు మద్యం మత్తులో పోలీసులను దుర్భాషలాడారన్నారు. నంబర్‌ప్లేట్ లేని వాహనంపై తిరుగుతూ పట్టుబడ్డారన్నారు. ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

● **గుండెపోటుతో పోస్టుమ్యాన్ మృతి**

వేములవాడ: వేములవాడ పోస్టాఫీసులో 45 ఏళ్ల పాటు సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న రరిగెల నాగరాజు సోమవారం గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు శశాంక్, సాయిలు ఉన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, జిల్లా పోస్టల్ అధికారి వేణు, పోస్టమాస్టర్ రఘుమోహన్ సంతాపం తెలియజేశారు.

● **బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలు**

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బాబు వీర్నపల్లికి వచ్చి సాయంత్రం తిరుగు వెళ్తుండగా రంగంపేట స్తూపం వద్ద బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో బాబుకు గాయాలు కాగా ఎస్సై ఎల్లయ్య గౌడ్ గమనించి 108 అంబులెన్స్‌కు ఇచ్చారు. అనంతరం ప్రథమ చికిత్స అందించారు.

● **క్యాలెండర్ ఆవిష్కరణ**

గంభీరావుపేట: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంఘం వార్షిక క్యాలెండర్‌ను మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం సోమవారం ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల కోసం షెడ్యూల్డ్ కులాల సంఘం నాయకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల కమలాకర్, నాయకులు ఎగదండి స్వామి, రాజవీర్, దోసల చంద్రం, ఎడబోయిన రాజు, ప్రభాకర్, అభిలాష్, వికాస్‌బాబు, నవీన్, భాస్కర్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ రజక సంఘం యూత్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మిడిదొడ్డి శెరయ్య, దీటి నర్సింలు, యాదగిరి, సత్తయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● **డెయిరీ పార్లర్ ప్రారంభం**

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ఏర్పాటు చేసిన కరీంనగర్ డెయిరీని నాఫ్స్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, కేడీసీసీబీ డైరెక్టర్ కమలాకర్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారు జంక్షన్ డేంజర్ స్పాట్‌గా మారింది. ఈ జంక్షన్‌లో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంకటాపూర్ నుంచి కొత్తగా రగుడు వరకు బైపాస్ రోడ్డును నిర్మించారు. రూ. కోట్లాది రూపాయలతో బైపాస్ రోడ్డు వేసిన అధికారులు జంక్షన్ వద్ద కనీసం ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో నెలరోజుల వ్యవధిలో జంక్షన్ వద్ద ఇద్దరు వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
కిరణ్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట, సెల్ నంబర్: 944 081 8864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



వేములవాడ అర్బన్ : నాంపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం



గంభీరావుపేట: కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఎల్లారెడ్డిపేట : నారాయణపూర్‌లో కల్యాణం జరిపిస్తున్న పండితులు



కోనరావుపేట: కల్యాణం తిలకిస్తున్న భక్తులు



తంగళ్లపల్లిలో గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ముస్తాబాద్‌లో ..

ఘనంగా గోదారంగనాథుల కల్యాణం



చందుర్తి : పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న దత్తత ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

చందుర్తి: మల్యాలలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన గోదారంగనాయకుల స్వామి కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుంచి దత్తత ఆలయమైన రామాలయానికి పట్టు వస్త్రాలు అందించారు. రూ.35వేల విలువైన మకరతోరణాన్ని గ్రామానికి చెందిన మోతె సుధాకర్‌రెడ్డి-సరిత దంపతులు స్వామివారికి చేయించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ శ్రీ శివకేశవుల ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు.

కోనరావుపేట: మల్కపేట కోదండరామాలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు – సునీల దంపతులు కల్యాణం జరిపించారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో గోదా రంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకుల కల్యాణం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

కోనరావుపేట: మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 2006-07లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమావేశమయ్యారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పాఠాలు బోధించిన అప్పటి గురువులను ఆహ్వానించి సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి రెడ్డీస్ యూత్ అధ్యక్షుడిగా తీపిరెడ్డి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తీపిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారిగా తీపిరెడ్డి వేణురెడ్డి(పెద్ద), కార్యదర్శిగా తీపిరెడ్డి సుకుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా తీపిరెడ్డి అనిల్ రెడ్డి, ఎల్లాల సంతోష్ రెడ్డి ఎన్నికయ్యారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గంభీరావుపేట(సిరిసిల్ల): గంభీరావుపేట మండలం కొత్తపల్లి శివారులో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు పెట్రోలింగ్ చేపట్టారు. తనిఖీల్లో కొత్తపల్లికి చెందిన మురికి శ్రీనివాస్, రాజుపేటకు చెందిన డీటీ స్వామి క్వింటాల్ బియ్యంను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డారని తెలిపారు. ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

● **నియామకం**

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడిగా మారవేని మహేశ్ యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఏటీ యాదవ్ సోమవారం నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. సంకెపల్లి మాజీ ఉపసర్పంచ్ పర్శ రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.